

# కాక్ టెయిల్

గుడిసేవ సుందరరామయ్య

"మిమ్మల్ని అయ్యగారు రమ్మంటున్నారండి!" యమ భటుడిలా వచ్చి నా సీటు ప్రక్కనే నిలబడ్డాడు బసవయ్య. భీకరంగా వుండే వాడి ఆకారానికి తోడు బుం మీసాలు ఎదుటి వ్యక్తిని మరింత భయకంపితుణ్ణి చేస్తాయి. హెడ్ ప్యూను కావటంచేత ఎంతో అవసరమైన పరిస్థితుల్లో తప్ప బయటకు రాడు. వాడు పిలవటానికి వచ్చాడంటే కొంప మునిగిందన్న మాటే! ప్రొద్దున్నే యమ కింకరునిలావచ్చి టైపిస్టు సుబ్రావ్ ప్రాణాన్ని తీసికెళ్లి మానేజర్ ఛాంబర్లో పెట్టేశాడు వాడు.

'ఎవరి పనులు వారు చేసుకోవాలని, ఆఫీసులో వున్నంతసేపు తుమ్మజిగురుపెట్టి అంటించినంత గట్టిగా కుర్చీలో అతుక్కుని కూర్చుండాలని' వగైరా పాఠాలు యమ లోకంలో- ఐ మీన్! మా మానేజర్ ఛాంబర్లో నేర్చుకొని తిరిగి ప్రాణాలతో వచ్చేశాడు సుబ్రావ్.

నేను బసవయ్య వెనుకే వెళ్తుంటే తోటి వుద్యోగులంతా శవాన్ని చూసి ఏడ్చే బంధువుల్లా దిగులుగా ముఖాలు పెట్టారు.

నన్ను యమలోకంలోకి పంపించి బసవయ్య బయట నిల్చున్నాడు. మానేజర్ ఫైల్లో పేజీలు తిప్పుతున్నాడు.

అది చిత్రగుప్తుని చిట్టాలా వుంది.

"గుడ్ మార్నింగ్ సార్!" అన్నాను.

తలెత్తి నావైపు చూసి, "ఓ మిష్టర్! ఆనందరావ్! కమాన్! టేక్ యువర్ సీట్!" అంటూ కుర్చీ చూపించాడు.

"మీరు లీవ్ ఎప్పటిదాకా అప్లయ్ చేశారు?"

పిడుగులు విసురుతున్నట్లయింది. నేను అనుకొన్నంతపనీ జరగబోతూంది. ప్రొద్దున్నే లేచి అన్నపూర్ణ ముఖం చూడక పోవటం చేతనే ఈవేళ ఈ కర్మ పట్టింది. మానేజర్‌తో అక్షింతలు వేయించుకోక తప్పదు. నేను వెంటనే సమాధానం చెప్పక పోయేసరికి ఆయనే మళ్ళీ అన్నాడు.

"మీకీ విషయం నాల్రోజుల క్రితమే చెప్పాలనుకొన్నాను కాని సూపర్నెంటుగారి నడిగితే మీరు లీవ్ ఎక్స్‌టెండ్ చేశారని చెప్పారు."

నా తప్పును బయట పెడుతూనే ఏదో విషయం చెప్పాలనుకొన్నాను అంటున్న మానేజరు వింత ధోరణి నాకు అంతు పట్టలేదు.

"అవున్సార్! కావాల్సిన పనులు ఆలస్యంగా జరగటంచేత ఎక్స్‌టెండ్ చేయాల్సి వచ్చింది. ఇకముందు యిలాంటివి జరక్కుండా చూసుకొంటాను." అన్నాను తప్పు చేసినవాడిలా ముఖంపెట్టి.

"అలాంటి అవసరమే మీకు వుండక పోవచ్చు!"

ఉలిక్కిపడ్డాను. కొంపతీసి వేరేచోటకు ట్రాన్స్‌ఫర్ చేయడుకదా!

"సెలవులు పెట్టడంచేత వర్క్ ఎంత

సఫర్ అవుతుందో మీకు ప్రత్యక్షంగా తెల్సే రోజు రాబోతూంది!'

మానేజర్ మాటలు నా కర్థంకాలేదు.

"రెస్పాన్సిబిలిటీ మీ భుజమ్మీద పడే రోజు వచ్చింది."

"నా రెస్పాన్సిబిలిటీని గ్రహించాను సార్! ఇకముందు జాగ్రత్తగా వుంటాను" అన్నాను.

పెద్ద పెట్టున నవ్వాడు.

మా మానేజర్ అలా నవ్వుతుండగా చూడటం నాకిదే ప్రథమం.

"వెరీ, ఇంటరెస్టింగ్! ఇక డైలాగులు చెప్పకుండా అసలు విషయం చెప్పేస్తాను!" అంటూ బజ్జర్ నొక్కాడు.

బసవయ్య వచ్చాడు.

"రెండు గోల్డ్‌స్పాట్ తీసుకురా!" అంటూ జేబులోంచి డబ్బులు తీసిచ్చాడు. టేబుల్‌వైపు బిత్తరచూపులు చూస్తున్న నన్ను వుద్దేశించి.

"మిస్టర్! ఆనందరావ్! కంగ్రాట్స్!" అంటూ నా చేతిని తన చేతుల్లోకి తీసుకొన్నాడు.

"ఏమిటి సార్!" అన్నాను అయోమయంగా.

"యు ఆర్ ప్రమోటెడ్!"

అది కలో, నిజమో తెలీలేదు.

ఆ సమయంలో మా మానేజర్ ప్రమోషన్ ఆర్డర్సు నా చేతిలో పెడ్తూంటే సాక్షాత్తూ విష్ణుమూర్తి వరమిస్తున్నట్లనిపించింది. మనస్సునిండా ఆనందం! ఆయనిచ్చిన కూల్‌డ్రింక్ తీసుకొని ఛాంబర్లోంచి ఎలా బయటకు వచ్చానో నాకే తెలీదు.

నేను బయటకు వస్తూంటే సహోద్యోగులందరూ ఆపరేషన్‌ను సక్సెస్‌ఫుల్‌గా చేయించుకొని బయటకు వచ్చిన రోగి తాలూకు బంధువుల్లా చూస్తున్నారనిపించింది.

* * *

"డియర్ ఫ్రెండ్స్! ఇప్పుడు జరుగుతున్న అర్జెంట్ సమావేశానికి కారణం మీ కందరకూ తెల్సు! ఈ సందర్భంలో... సారీ ఈ శుభసమయంలో ఏంచెప్పాలో నా కర్థం కావటంలేదు..." అన్నాడు ప్రెసిడెంట్ సుబ్రావ్.

"మాకు అర్థమైంది కాని నువ్వు కూర్చో! ఇది యూనియన్ మీటింగ్ కాదు బల్లగుద్ది ఆవేశంగా పల్కటానికి!" అన్నాడు గుర్నాథం సుబ్రావ్ వైపు గుర్రుగా చూస్తూ.

"మరీ అలా షేప్ చేయకు గురూ! అసలే చిన్నముఖం! గురుడి ముఖం ఎలా చిన్నబోయిందో చూడు!" శర్మ కామెంట్.

"డియర్ కామ్రేడ్స్! ఇది ఫ్రెండ్లీ మీటింగ్! కోప తాపాలకు తావులేదు మన మందరం ఏకాభిప్రాయంతో వ్యవహరించి కాబోయే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి!" అన్నాడు యూనియన్ సెక్రెటరీ రామ్మూర్తి.

"మిత్రులంతా సహృదయంతో వింటానంటే కార్యక్రమాన్ని విన్నవిస్తాను." అన్నాడు సుబ్రావ్ నావైపు చూస్తూ.

సుబ్రావ్ చాలా కలుపుగోరు మనిషి. తన మాటలతో, చేష్టలతో విలాంటివారినైనా యిట్టే ఆకర్షిస్తాడు. నాకు ఫామిలీ ఫ్రెండ్ కూడా!

"చెప్పుగురూ!" అన్నాను.

"జాగ్రత్తగా వినండి! మనందరికీ మిత్రుడు, ఆప్తుడు అయిన ఆనందరావ్‌కు ప్రమోషన్ రావటం మనందరికీ ఆనందం! దాని ఈ ఆనందం మరింత అందంగా అందరం అనుభవిస్తే సార్థక మౌతుందని నా వూహ!"

"హియ్యర్...హియ్యర్..." అంటూ నేతప్ప మిగతావాళ్లంతా చప్పట్లు కొట్టారు.

"మన ఆనందరావ్ అదృష్టం అంతా యింతా కాదు! ప్రమోషన్ వచ్చి, వున్న

(36వ పేజీ చూడండి)

## ధర్మపథం "నమఃశ్శివాయ" మంత్రం

'నమఃశివాయ' అన్నది అయిదక్షరాల పదం. పంచాక్షరీ మంత్రమని దీనికే పేరు. "ఓం నమోనారాయణాయ" అనేది అష్టాక్షరీ మంత్రం. ఈ మంత్రంలో ఓంకారంకూడా చేరి ఉన్నది. ఓంకారం చేరకుండా ఉన్నది పంచాక్షరి. దాన్నికూడా ఓంకారంతో ఉచ్చరించడం పరిపాటి.

ఈ మంత్రాలు ఒకటి మహేశ్వరునికీ, మరొకటి విష్ణుదేవునికి చెందినవే అయినా పరిశీలించి చూస్తే భేదం కానరాదు.

"నమస్కారేణ జీవత్వం
శివేతి పరమాత్మని,
అయేత్యైక మతో మంత్రః
పరబ్రహ్మ మయోహ్యసౌ."

అంటూ స్కందపురాణంలోని బ్రహ్మోత్తర ఖండంలో చెప్పబడి వున్నది.

ఇందులో నమస్కార పదంచేత జీవాత్మ తెలుపబడుతున్నదని, శివశబ్దంచేత పరమాత్మ బోధింపబడుతున్నదనీ, 'శివ' శబ్దం తర్వాత ఉన్న 'అయ' అనేది జీవాత్మ పరమాత్మల ఐక్యాన్ని బోధిస్తూ వున్నదనీ, అందువల్ల 'నమఃశివాయ' అనే యీ మంత్రం పరబ్రహ్మ మయమనీ దీని అభిప్రాయం.

శైవులకు 'నమశ్శివాయ' మంత్రమే ముఖ్యం. వారు విష్ణువును స్మరింపనైనా స్మరింపరు. వైష్ణవులు శివుని నామాన్ని వినడానికిన్నీ ఇష్టపడరు. శివాలయం మార్గంలో ఉంటే అటు ముఖం తిప్పరు. ఒకప్పుడు కాశీక్షేత్రానికి వచ్చిన మా ఉపాధ్యాయులలో ఒక వైష్ణవులకు — అప్పుడు అక్కడ కొంతకాలం ఉన్న నేను అక్కడి విశేషాలు చూపవలసి వచ్చింది. విశ్వేశ్వరాలయం దగ్గరికి తీసుకుని వెళ్లగా, అది శివాలయం కాబట్టి లోపలికి వెళ్లడానికి ఇష్టపడలేదు. "సరే, బిందుమాధవ స్వామి ఆలయందగ్గరికి తీసుకు వెళ్లు" అన్నారు. చదువుకున్న విద్వాంసులే ఇలా ఉంటే ఇతరుల సంగతి వేరే చెప్పడమెందుకూ?

నారాయణశబ్దం బ్రహ్మమునే తెలుపుతుంది. శివశబ్దంకూడా దానినే తెలుపుతుంది.

'అయ' అనేది ఐక్యాన్ని తెలిపేదికదా! మంత్రము ననుసరించి ఆ అర్థం వస్తుంది. కేవలం భాషాదృష్టితోను, వ్యాకరణ దృష్టితోను చూస్తే "శివాయ = శివుని కొరకు, నమః = నమస్కారం" అనే అర్థం మాత్రమే వస్తుంది

మంత్రాలలో శబ్దానికి మాత్రమే ప్రాధాన్యం.

— బులుసు వేంకటరమణయ్య

4–11–1977 శుక్రవారం మొదలు
10–11–1977 గురువారం వరకు

# వారఫలం

— మహేష్ —

**మేషం:—** వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో ఇతరుల నిమిత్తం మీరు శ్రమపొందవలసి వస్తుంది వృత్తిలోసాటివారిపోటీ పెరుగుతుంది స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి

**వృషభం:—** మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు, స్త్రీలకు— బంధుమిత్రులను కల్సుకొంటారు. విలాస వస్తువులు కొంటారు.

**మిధునం:—** వృత్తిలో సాటివారి పోటి తగ్గుతుంది రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొహమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. స్త్రీలకు :— ఆరోగ్యం బాగుంటుంది. సాటివారిలో గౌరవం లభించగలదు,

**కర్కాటకం:—** మీఆలోచనలుఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. స్త్రీలకు :— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**సింహం:—** వృత్తివ్యాపారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది మీ ప్రయత్నాలు ఫలించగలవు. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు.— ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

**కన్య:—** ఫలితం లేని శ్రమకులుగుతుంది. వృత్తిలో యేవరినీ విశేషంగా నమ్మటం తగదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయంపెరుగుతుంది స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో ప్రయాసకు గురి కాగలరు, వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**తుల :—** మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. అలంకార వస్తువులు కొంటారు.

**వృశ్చికం:—** ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు స్త్రీలకు — పుణ్యకార్యాలు చేస్తారు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి

**ధనుస్సు:-** ఆర్థికవ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ప్రయోజనం గల సంబాషణలను జరుపగలరు స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు :— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు

**మకరం:—** సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వృత్తిలో శ్రమ కలుగుతుంది. ఆందోళనకు గురికాగలరు. వారం ఆఖరులో రావలసిన డబ్బు అందుతుంది విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కుంభం:—** భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. చికాకులు యేర్పడతాయి. స్త్రీలకు :— ఆరోగ్యం బాగుండదు సాటివారిలో గౌరవం లభిస్తుంది

**మీనం:-** రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కల్గుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. వృత్తిలో సాటివారిపోటీ పెరుగుతుంది. వారం ఆఖరులో ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి మీఆలోచనలు ఫలిస్తాయి. స్త్రీలకు :— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

చోటే పోస్టింగ్ రావటం చాలా చాలా అదృష్టం. అందుకనే మన పార్టీ కూడా గ్రాండ్‌గా వుండాలి!''

వీళ్ళ ధోరణి చూస్తుంటే నాకు బాగానే వదిలించేట్లున్నారు.

''ఏమంటావ్, ఆనందరావ్ ?''

''మీ యిష్టం ! స్వీట్, హాట్, కాఫీ కావాలా ?''

''అబ్బే ! ఛేమ్ ! ఛేమ్ ! అదేంపార్టీ! హైస్కూలు కుర్రాళ్ళలా ?''

''పోనీ హోటల్ సత్కార్‌లో గ్రాండ్ డిన్నర్ యివ్వనా ?''

''నథింగ్ డూయింగ్ ! అదేంపని కాలేజీ కుర్రాళ్ళలా ?''

''మరేం చేయమంటారు ?''

## కాక్ టెయిల్

(7 వ పేజీ తరువాయి)

''వుయ్ వాంట్ ఎ కాక్ టెయిల్ పార్టీ !'' ఏక కంఠంతో పల్కారందరూ.

ఉలిక్కిపడ్డాను

''నీకా భయం అక్కర్లేదు ! అందరం బార్లోకి వెళ్ళి తాగుదాం !'' అన్నాడు సుబ్రావ్.

''నీకేం బ్రహ్మచారివి ! కొంపతీసి మనల్ని ఎవడైనా చూసి ఈ విషయం నా అత్తగారికి తెలియజేస్తే యింకేమైనా వుందా ? నేనెంతో బుద్ధిమంతుణ్ణని, తన ఆస్తినంతా తదనంతరం నాకే యివ్వాలనుకొంటుంది మా అత్తగారు. ఐ డోంట్ వాంట్ టు లూజ్ యిట్ ఫర్ దిస్ పార్టీ!'' శర్మ గాబరాపడ్డాడు.

''ఈ విషయం నా భార్యకు తెలిస్తే పుట్టింటికి వెళ్ళిపోతుంది గురూ ! అసలే ఆమెకు కోపం జాస్తి ! ఆమె రైలెక్కితే నాకు భోజనం నాస్తి!'' సన్నగా గొణిగాడు గుర్నాథం

''ఈ విషయం మా నాన్నకు తెలిస్తే రెండు చెంపలూ వాయిస్తాడు !'' అన్నాడు యూనియన్ లీడర్ రామ్మూర్తి.

''మరి ఈ సమస్యకు పరిష్కారమేలాగ?'' సుబ్రావ్ అన్నాడు.

''నేను చెప్తాను!'' అన్నాడు గుర్నాథం.

''ఏమిటి ?'' అందరూ ఉత్సాహంగా అడిగారు.

''మన సుబ్రావ్ బ్రహ్మచారేగా! వాడి రూమ్‌లో అరేంజ్ చేద్దాం''' పక్కలో బాంబు పడ్డట్లయింది సుబ్రావ్‌కు.

''వెరీ వెరీ డేంజర్! అంతపని మాత్రం చేయకండి! మా యింటి వోనర్‌కు వో అందమైన కూతురుంది. ఇప్పుడే ప్రేమాయణం మొదలెట్టాను. ఆ అమ్మాయి దృష్టిలో నన్నొక త్రాగుబోతునిచేసి మా ప్రేమ చెడగొట్టకండి!'' చేతులెత్తి నమస్కరించాడు సుబ్రావ్.

''మరయితే ఎక్కడ అరేంజ్‌చేద్దాం?'' అన్నాడు శర్మ.

''పోనీ ఎవరింట్లోనైనా అరేంజ్ చేస్తే!'' గుర్నాథం సలహా.


''అబ్బే బాగుండదు గురూ! కాక్





**శుద్ధమైన ఎఓ కొబ్బరినూనె కొబ్బరికాయల యొక్క సహజమైన గుణాలు, తీయని పరిమళం నిలిపేందుకుగాను రెండుసార్లు వడగట్టబడుతుంది.**

శుద్ధమైన ఎఓ కొబ్బరి నూనె ఎన్నికచేయబడిన ఎండు కొబ్బరి చిప్పలనుండి తయారుచేయబడుతుంది రెండుసార్లు వడకట్టబడుతుంది, అంతే, మరేదీ చేర్చబడదు. స్ఫటికంలా స్వచ్ఛమైనది. కొబ్బరి కాయల తీయని పరిళంగలది. శుద్ధమైన ఎఓ కొబ్బరి నూనె— సంవత్సరాలుగా శుద్ధతకు పేరెన్నికగన్నది




**అహమద్‌మిల్స్**
బొంబాయి • కలకత్తా • న్యూఢిల్లీ
అహ్మదాబాద్ • బెంగుళూర్ • ధన్‌బాద్

టెయిల్ పార్టీ చేసుకొని తెల్లవార్లు చతుర్ముఖ పారాయణం చేయాల్సి వుంటుం దిగా! ఇళ్లల్లో బాగుండదు!'' రామ్మూర్తి తీర్పు.

''పోనీ ఈ పార్టీని ఆనందరావ్ యింట్లోనే అరేంజ్ చేస్తే ఎలా వుంటుంది ?'' కళ్ళజోడు తీస్తూ అన్నాడు శర్మ.


మిన్ను విరిగి మీద పడ్డట్లయింది.

''ఇళ్లల్లో పెట్టడం భావ్యంకాదని మీరే అన్నారుగా!'' తప్పించుకోటానికి ప్రయత్నించాను.

''అవును! ఆ నిబంధన అద్దెకొంపల విషయంలో మీది స్వంత యిల్లేగా!''

''అయినాసరే మా అన్నపూర్ణ ఒప్పు కోదు !''

''ఏముంది బ్రదర్! ప్రమోషన్‌వచ్చిన సందర్భంలో ఫ్రండ్సు పార్టీ కావాలంటున్నా




రంటే వదినగారు మాత్రం కాదంటారా?'' స్త్రీబాబ్ అన్నాడు.

''ఇలాంటి పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే మా అన్నపూర్ణకూడా గుర్నాథం మిసెస్‌లా పుట్టింటికి వెళ్లిపోతుంది.''

''ఊ! మరీ మంచిది! మనమంతా ఎంచక్కా ఫంక్షన్ సెలెబ్రేట్ చేసుకో వచ్చు!'' అన్నాడు రామ్మూర్తి.

''ఏడ్చినట్లుంది తెలివి! '' అన్నాను నవ్వుతూ.

స్త్రీబాబ్ రెండు క్షణాలపాటు పైన

## కాక్ టెయిల్

తిరుగుతున్న సీలింగ్ ఫాన్ వైపు చూస్తూ ఏదో స్ఫురణకు వచ్చిన వాడిలా ''గుడ్ అయిడియా!'' అన్నాడు చిటికె వేస్తూ.

''ఏంటి గురూ!'' అని అడిగారు మిగతా ముగ్గురూ.

''మనం రేపు రాబోయే రెండో తారీఖున అనగా ఆదివారంనాడు రాత్రి ఏడుగంటలకు ఆనందరావుగారి స్వగృహంలో మేడమీద గదిలో కాక్ టెయిల్ పార్టీ జరుపుకోబో తున్నాం!'' అని చాటింపువేశాడు స్త్రీబాబ్.

''ఇంపాజిబుల్!'' అన్నాను నేను.

''నో... యిటీజ్ పాజిబుల్'' అనేసి స్త్రీబాబ్ బయటకు వెళ్లాడు. మేమంతా ఆశ్చర్యంగా నిల్చుండిపోయాం.

* * *

''టెలిగ్రామ్ సార్!'' అన్న మెసింజర్ పిలుపు విని వరండాలోంచి బయటకు వచ్చాను.

సంతకంచేసి టెలిగ్రాం తీసుకొన్నాను.

అందులోవున్న సమాచారాన్ని చూడగానే నా గుండెల వేగం హెచ్చయింది.

''ఎక్కణ్ణుంచండీ అది?'' అంటూ బాబిగాడిని ఎత్తుకొని అన్నపూర్ణ బయ టకు వచ్చింది.

ఆమెకు ఎలా చెప్పాలో నా కర్థం కాలేదు. ఆమె మనస్సు చాలా సున్నితం ? ఏ కష్టాన్ని భరించలేదు.

''ఏమిటండీ! అలా వణుకుతున్నారు?''

''నిన్ను వెంటనే బయల్దేరి రమ్మని మీ నాన్నగారు టెలిగ్రామ్ యిచ్చారు.''

''ఏమైనదండి? అంతా కులాసాయేనా'' కంగారుగా అడిగింది

''మరేంలేదు! మీ తాతయ్యను హాస్పి టల్లో ఎడ్మిట్ చేశారట!''

''ఆఁ...'' అంటూ కొయ్యబారిపోయింది అన్నపూర్ణ.

తాతయ్యంటే అన్నపూర్ణ కెంతో యిష్టం!

రెండ్రోజుల క్రితమే అంది నాతో 'తాతయ్యను చూడాలని వుందండీ?' అని. ఇంతలోనే పాపం ముసలాయనకు సీరియస్‌గా వుందని టెలిగ్రామ్ వచ్చింది. ఈ షాక్ నుంచి అన్నపూర్ణ తేరుకోగలదా? అన్న పూర్ణ కళ్లవెంట అశ్రువులు కారటంచూసి బాబిగాడు మెల్లగా ఏడ్పులంకించుకొన్నాడు.

''అనూ! ఏమైందని అలా బాధ పడ్తావ్! మీ తాతయ్యకు త్వరలోనే కులాసా చిక్కుతుందిలే!'' అంటూ కన్నీరు తుడిచాను.

''మీకు తెలీదండి! తాతయ్యకు సీరియస్‌గా వుండివుంటుంది. తాతయ్యతో మాట్లాడే అదృష్టం నాకు వుంటుందో, లేదో ?'' అంటూ నా గుండెల్లో తల దాచు కొని వెక్కి వెక్కి ఏడ్చింది అన్నపూర్ణ.

''పిచ్చిపిల్లా! టెలిగ్రామ్ చూసి అంత భయపడితే ఎలా ?'' అంటూ ఆమె తల నిమురుతూ ధైర్యం చెప్పాను నా మనస్సులో మాత్రం ధైర్యం సన్నగిల్లింది.

పది నిమిషాల్లో ప్రయాణమై బస్సు డిపోకు చేరుకొన్నాం. డిపోలోంచి బస్సు యింకా రాలేదు. అక్కడివాళ్లను ఎంక్వ యిరీచేస్తే ఆ వూరినుంచి యింకా బస్సు రాలేదని, అదే వచ్చి తిరిగి వెళ్లాలని చెప్పారు.

ఇద్దరం సిమెంట్ బెంచీ మీద కూర్చున్నాం.

''అనూ! అనవసరంగా కంగారు పడకు! అసలు నేనుకూడా నీ వెంటవస్తే బాగుండేది! కాని నేను కొత్త సీట్లో రేపే జాయిన్ కావాలి! అదీగాక ఆడిటింగ్ జరుగుతూంది! రావటానికి వీలు పడదు! మీ తాతయ్యకు కులాసా చేకూరాలనే నా కోరిక! ఒకవేళ తప్పనిసరైతే నాకు

నెలకు రు. 500 సంపాదించండి

ఫొటోగ్రఫీ టీచర్ రు. 5, ఎలెక్ట్రిక్ గైడు రు. 10, వివాహజీవితం 100 బొమ్మలతో రు. 6, టైలరింగు మరియు కట్టింగు రు. 6, డ్రాయింగ్ & పెయింటింగు రు. 8, మెడికల్ సెక్సు గైడు 88 బొమ్మలతో రు. 8, 350 ఎంబ్రాయిడరీ డిజైన్స్ రు. 8, ట్రాన్సిస్టర్ రేడియో గైడు రు. 5, హిందీ స్వబోధిని రు. 5, సబ్బు తయారీ రు. 5, ఒక్కొక్కటి పోస్టేజి రు. 1—50

ILFA BOOK DEPOT
25 Aligarh



REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన, క్రీనుముగాకాక పోయినా, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు

SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs. SEENU & Co., MADRAS-21



ఉబ్బసమునకు మూలిక

ఉబ్బసవ్యాధిని నివారించగలమూలికను రాజస్థాన్‌కుచెందిన ప్రముఖ రాజకీయ, సాంఘిక నాయకులైన కీ.శే. శ్రీ శంభూనాథ్ గారిమనుమడు శ్రీకేశవ్ మోహన్‌లాల్ (బీదలకు)పంచిపెడుతున్నారు.-ఈమూలికను ఒక సన్యాసి శ్రీ శంభూనాథ్ గారికి ఒసగగా వారు ఉచితంగా 40 ఏళ్లకు పైగా రోగులకు యిచ్చారు. వారి నిస్వార్థ సేవకు మెచ్చి ప్రభుత్వము పెన్షన్ మంజూరు చేసింది. కాని వారు ఈ పవిత్ర కార్యమును తన మనుమని కప్పగించి సన్యసించిరి. వారి మనుమడు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ధనికులు, ఉదారులైనవారిని ఈ పవిత్ర కార్యానికి సహాయపడవలసిందిగా అభ్యర్థిస్తున్నారు. దీర్ఘ కాలంగా ఉబ్బస వ్యాధిగ్రస్తులైనవారు కూడా కేవలం మూడు మోతాదులతో స్వస్థులుకాగలిగిరి. వ్యాధిపీడితులు మూలిక కోసం ఇంగ్లీషులో వ్రాయండి.

Sri Keshav MohanLal
P. B. No. 11463
Naa/k CALCUTTA-6


## కాక్ టెయిల్

సెల్లిగ్రామ్ యివ్వండి!'' అన్నాను బాబిగాణ్ణి కూర్చోపెడ్తూ.

''అలాగేనండి! ఇంటిని జాగ్రత్తగా చూస్తూండండి!'' అంది బీరువా తాళం చెవులకోసం వేనిటీబ్యాగ్‌ను వెతుకుతూ.

''అయ్యో! సేఫ్ తాళం వేయలేదను కొంటానండి! సమయానికి తాళం కన్పడక యింటికూడా తాళం వేయకుండాపక్కింటి కుర్రాడికి అప్పజెప్పి వచ్చాం! మీరు త్వరగా వెళ్లి రండి!'' అంటూ తొందర చేసింది అన్నపూర్ణ.

''ఫర్వాలేదులే, అనూ! నిన్ను బస్సెక్కించి వెళ్తానుగా!''

''బస్సుదేముంది? ముందు వెళ్లి సేఫ్ తెరిచి నా నగలన్నీ వున్నాయో లేవో చూడండి!'' అంది కంగారుగా.

''సరే! రిక్షామీద వెళ్లివస్తానులే!'' అంటూ లేచాను.

''మళ్లీ అంత దూరాన్నుంచి ఏమి వస్తార్లే! బస్సు రాగానే మేం వెళ్లిపోతాం లెండి!'' అంది అనూ.

బాబిగాణ్ణి ముద్దు పెట్టుకొని అన్నపూర్ణకు అందించి ''జాగ్రత్త! కంగారు పడకు!'' అని చెప్పి ఇంటివైపు నడిచాను.

నేను ఇంటికి చేరుకొనేసరికి ఏడయింది. గేటు తీసుకొని లోపలికి అడుగు పెట్టగానే మేడమీద గదిలో వెల్తురు కన్పించింది.

ప్రక్కింటి కుర్రాడు చెప్పాడు ''మీ ఫ్రండ్సు వచ్చారండి! మీరు రాగానే పైకి రమ్మన్నారు.''

మేడమెట్లెక్కుతుంటే లోగడ సుబ్రావ్ అన్న మాటలు గుర్తుకువచ్చాయి. అవును! ఇవ్వాళ ఆదివారం! ఏడు గంటలు! కాక్ టెయిల్ పార్టీ... వెంటనే అనుమానం వచ్చి జేబులోని సెల్లిగ్రామ్‌ను పరీక్షగా చూశాను.

''హార్రీ! సుబ్రావ్! ఎంత పని చేశావ్?'' అరిటూ మెట్లెక్కాను.

''ఏం బ్రదర్! మా వదినగారు వాళ్ల పూరెళ్లే బస్సెక్కారా?'' సుబ్రావ్ పల్కరించాడు.

''ఎంతపని చేశావయ్యా! అనవసరంగా మీ వదినను హడలకొట్టేశావ్! ఇందాకటి వరకు బస్సు రాలేదు ఉండు వెంటనేవెళ్లి అన్నపూర్ణకు నిజంచెప్పి తీసుకువస్తాను'' అన్నాను.

సుబ్రావ్ వెంటనే ''ఇదుగో బ్రదర్! ఆమెను పుట్టింటికి వెళ్లనీ! అందర్నీ చూసినట్లు వుంటుంది. మనమూ ఫంక్షన్ సెలెబ్రేట్ చేసుకొన్నట్లూ వుంటుంది. కమాన్ లెటజ్ ప్రొసీడ్!'' అన్నాడు.

''నో...లాభంలేదు. నేను బస్సు డిపోకు వెళ్తాను.'' అన్నాను మెట్లు దిగుతూ.

''ఇవ్వాళమాత్రం పార్టీ ఆపేవనిలేదు. సరంజామా అంతా రెడీ!'' అంటూ సుబ్రావ్ నన్ను లాక్కొనివెళ్లి గదిలోవున్న టీపాయ్‌ను చూపించాడు. దాన్నిండా సీసాలు, గ్లాసులు, ఐస్ ముక్కలు, జీడిపప్పు, చిప్స్ వగైరాలున్నాయి.

''ఏమైనాసరే నేను వెళ్లి అన్నపూర్ణను తీసుకురావాలి!'' అంటూ గబగబ మెట్లు దిగాను!

''వచ్చేటప్పుడు వట్టిచేతులతో రాకుండా మాకు చికెన్, బిర్యానీ, ఆమ్లెట్స్ పార్సెల్ చేయించుకురా!'' అన్నాడు సుబ్రావ్ వెనుక నుంచి.

''యూ ఫూల్!'' అనుకొంటూ రోడ్డు మీదికి వచ్చాను.

నేను బస్సుడిపోకు వెళ్లేసరికే ఆ బస్సు వెళ్లిపోయిందన్నారు. చేసేదేమీలేక సుబ్రావ్ చెప్పిన వస్తువుల నన్నింటినీ పార్సెల్ చేయించుకొని రిక్షాలో యింటికి చేరాను.

వాతావరణం అంతా ప్రశాంతంగా వుంది. అందరూ ఇళ్లకు జారుకొన్నారేమో అనుకొంటూ మేడమీదికి వెళ్లి గది తలుపులు తోశాను. చతుర్ముఖ పారాయణంలో మునిగి వున్నారు.

''థాంక్యూబాస్! నేను కోరిన విధంగా ఫుడ్ ప్రాబ్లెమ్ సాల్వ్ చేశావు. టైమ్ వేస్ట్ చేయటం మంచిది కాదని కార్డ్సు కలిపాం'' అన్నాడు సుబ్రావ్ ముక్కలు కలుపుతూ.

''దట్సాల్‌రైట్! ప్రొసీడ్'' అన్నాను నీరసంగా.

''థాంక్యూ! బైదిబై! మర్చిపోయాను! మన పార్టీకి ఓ కొత్త మెంబరు వచ్చాడు. ఇప్పటివరకు యిక్కడే కూర్చుని వెళ్లాడు. పార్టీ మొదలు కాగానే తనను పిలవ మన్నాడు'' అన్నాడు శర్మ.

''ఎవరా కొత్త మెంబర్! మీ ఫ్రండా?'' అన్నాను సుబ్రావ్ నుద్దేశించి.


దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును.
వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవత, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత - డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు. 17.







## కాక్ టెయిల్

"నో...నో...మీ ఫ్రెండ్! మీ పక్కింటాయనట!" గుర్నాథం అన్నాడు. నేను మరింత ఆశ్చర్యపోయాను.

"మా పక్కింటాయనేమిటి? పార్టీకి పిలవమని చెప్పి వెళ్లట మేమిటి? మా పక్కింటాయన ఆచారిగారు. ఉల్లిపాయల వాసన కూడా గిట్టదాయనకు! మరి మందు పార్టీకి వస్తాడా"? అంతా అయోమయంగా వుంది.

"సుబ్రావ్! ఆయన్ని నువ్వు చూశావా?"

"లేదు బ్రదర్! నేను కార్డ్సు కోసం బయటకువెళ్లాను. నేను వచ్చేముందే మెట్లు దిగాడట! ఆయన వరండాలో కూర్చుని వుంటానన్నాడట! త్వరగావెళ్లి పిల్చుకురా!" అన్నాడు సుబ్రావ్ ముక్కలు సర్దుకొంటూ. నేను ఆశ్చర్యంగా మెట్లు దిగాను.

వరండాలో కుర్చీ వేసుకొని ఎవరో కూర్చున్నారు. ఇంతకుముందు నేను మేడ మీదికి వచ్చినపుడు అక్కడెవ్వరూ లేరు. ఇంతలోనే ఎలావచ్చారు? కొంపతీసి ఏ దొంగ వెధవయినా రాలేదు కదా?

హడావుడిగా మెట్లు దిగాను.

"ఎవరండీ?" అన్నాను బిగ్గరగా.

"నేనేనయ్యా!" అంటూ వెనక్కి తిరిగాడు కుర్చీలోని వ్యక్తి.

అంతే!

నేను కొయ్యబారిపోయాను.

ఆయన... ఆయన... అన్నపూర్ణ వాళ్ళ తాతయ్య!

"ఎంతసేపయిందండీ వచ్చి?" అని అడిగాను అతి కష్టంమీద. నాకు సమాధానం చెప్పకుండా నవ్వుతూ గుమ్మంవైపు చూపించాడు. ఎదురుగా అన్నపూర్ణ బాబిగాణ్ణి ఎత్తుకొని గుమ్మంలో నిలబడింది

"మేం వచ్చి పావుగంట దాటిందండీ! బస్సు డిపోలో తాతయ్య కన్పించారు. ఇద్దరం కలిసి రిక్షాలో వచ్చాం!" అంది అన్నపూర్ణ.

ముసలాయన మెల్లగా లేచి నా దగ్గరకు వచ్చి "పాపం! ఏదో టెలిగ్రామ్ వచ్చిందటగా!" అని అడిగేసరికి ఆయనకు ఏం సమాధానం చెప్పాలో తెలియక గబగబ మేడ మెట్లెక్కాను. ★